

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ శ్రీచక్ర న్యూస్ టీవీని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్, షేర్ చేయండి.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 336 | కర్నూలు | శనివారం, 20 ఏప్రిల్ 2024 | పేజీలు 8 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad




## వారికి ఓటేస్తే పథకాలన్నీ గల్లంతే

- దోచుకోవడానికి కూటమిగా వస్తున్న నేతలు
- రాష్ట్ర భవిష్యత్ కోసం వైసిపినే గెలిపించాలి
- ఫ్యాన్‌కు ఓటేస్తేనే పెన్షన్లు వస్తాయి
- ప్యాకేజీ స్టార్ మాటలు నమ్మకండి
- పెళ్లిళ్లతో వ్యవస్థను అవమానించిన పవన్
- బాబు కూటమితో జాగ్రత్త సుమా అన్న జగన్
- కాకినాడ మేం సిద్ధం సభలో బాబుపై వ్యంగ్యాస్త్రాలు

2




# జే..గన్ రెడ్డిని ఇంటికి పంపాల్సిందే

- ఎపిలో వచ్చేది కూటమి ప్రభుత్వమే
- కేంద్రం అండతో ఎపిని అభివృద్ధి చేద్దాం
- రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసిన జగన్
- అన్ని వర్గాలను మోసం చేసిన ఘనుడు జగన్
- కర్నూలు జిల్లా ఆలూరు సభలో చంద్రబాబు విమర్శలు



**కర్నూలు,ఏప్రిల్19(శ్రీచక్ర):**

ఈ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్‌ను మార్చే ఎన్నికలని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. అవినీతి చక్రవర్తి జగన్‌ను ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం రాబోతోందని, ఎపికి పట్టిన పీడ విరగడ అవుతుందని అన్నారు. కర్నూలు జిల్లా ఆలూరులో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఏబీసీడీ వర్గీకరణ తెచ్చి మాదిగలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రాన్ని జగన్..రూ.13లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చి, ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితికి తీసుకొచ్చారని (మిగతా 2వ పేజీలో..)

# సిఎం పదవి కోసం చిదంబరం కాళ్లు పట్టుకున్నాడు

- జగన్‌ను అరెస్ట్ చేసి జైల్లో పెట్టించేలా మాట ఇచ్చాడు
- సత్యసాయిబాబా చనిపోతే.. సొమ్మంతా దోచుకున్న ఘనుడు
- మాజీ సిఎం కిరణ్ కుమార్ రెడ్డిపై పెద్దిరెడ్డి సంచలన వ్యాఖ్యలు

**చిత్తూరు,ఏప్రిల్19(శ్రీచక్ర):**

సిఎం పదవి కోసం చిదంబరం కాళ్లు పట్టుకున్నాడు. జగన్‌ను అరెస్ట్ చేసి జైల్లో పెట్టించేలా మాట ఇచ్చాడు. సత్యసాయిబాబా చనిపోతే.. సొమ్మంతా దోచుకున్న ఘనుడు అంటూ మాజీ సిఎం కిరణ్ కుమార్ రెడ్డిపై పెద్దిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ రెడ్డికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తాను కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు సోనియా గాంధీ కాళ్లనే మొక్కలేదని.. అలాంటిది కిరణ్‌కుమార్ రెడ్డి కాళ్లు ఎలా పట్టుకుంటానని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై అసత్య ప్రచారం చేస్తున్నాడని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి మాట్లాడుతూ.. పదేండ్లు అజ్ఞాతంలో ఉండి.. ఇప్పుడు బయటకొచ్చి ఇష్టం వచ్చినట్టు వాగుతున్నాడని సీరియస్ అయ్యారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి బతికిఉన్నన్ని రోజులు ఆయనతో సన్నిహితంగా ఉండి.. వైఎస్సార్ మరణం తర్వాత ఆయన కుటుంబానికి కిరణ్‌కుమార్ రెడ్డి వెన్నుపోటు పొడిచారని మంత్రి పెద్దిరెడ్డి మండిపడ్డారు. వైఎస్ జగన్‌ను 16 నెలలు జైలులో పెట్టింది కిరణ్‌కుమార్‌రెడ్డి కాదా? అని ప్రశ్నించారు. వైఎస్ జగన్‌ను అరెస్టు చేస్తానని.. రాష్ట్ర విభజనకు సహకరిస్తానని చెప్పి చిదంబరం కాళ్లు పట్టుకుని.. కిరణ్‌కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడని విమర్శించారు. పుట్టపర్తి సాయిబాబా చనిపోతే పది రోజుల పాటు ఆయన పార్థివ దేహాన్ని అక్కడే ఉంచి.. అందర్నీ బతికి ఉన్నట్లు నమ్మించి.. అక్కడ ఉన్న సంపద అంతా దోచుకుంది నిజం కాదా అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీని మాజీ సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి సర్వనాశనం చేశారని మంత్రి పెద్దిరెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రిగా పనిచేసి.. ఇప్పుడు బీజేపీ నుంచి పోటీ చేయడం సిగ్గుచేటు అని విమర్శించారు. సమైక్యాంధ్ర పార్టీ పెట్టి మెడలో చెప్పులు వేసుకుని తిరిగాడని.. ఇలాంటి ద్రోహికి ఎన్నికల్లో డిపాజిట్ లేకుండా చేయాలని పిలుపునిచ్చారు.

## ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఖాయం

- జూన్9న రాహుల్ ప్రధాని కావడం తథ్యం
- కెసిఆర్, మోడీ తెలంగాణను దోచుకున్నారు
- మానుకోటలో కాంగ్రెస్ జెండా ఎగరాలి
- రైతులకు రుణమాఫీ, 500 బోనస్ ఇచ్చి తీరుతాం
- తెలంగాణలో పదేళ్లు కాంగ్రెస్‌దే ప్రభుత్వం
- కెసిఆర్ ఆటలు ఇక సాగనీయం అన్న రేవంత్

2

# కేసుల భయంతో హోదా తాకట్టు



- జగన్ తీరుపై షర్మిల మండిపాటు

**కర్నూలు,ఏప్రిల్19(శ్రీచక్ర):**

అధికారం రాక ముందు హోదా గురించి మాట్లాడిన జగన్.. ఆ తర్వాత విషయం మరచిపోయాడని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. బీజేపీ మెడలు వంచి హోదా తెస్తాం అని చెప్పాడని గుర్తుచేశారు. సీఎం వైఎస్ జగన్ పై ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. అధికారం రాగానే కేసుల భయంతో బీజేపీకి భయపడి ఒక్కసారి కూడా హోదా గురించి మాట్లాడలేదని మండిపడ్డారు. ఒకవేళ రాష్ట్రానికి హోదా వచ్చి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని స్పష్టం చేశారు. నియోజకవర్గానికి 100 పరిశ్రమలు వచ్చేవని వివరించారు. ప్రత్యేక హోదా అనేది రాష్ట్రానికి సంజీవని అని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా ఆదోని బహిరంగ సభలో షర్మిల మాట్లాడారు.

# ఐదేళ్లలో నగరిలో 2వేల కోట్ల అభివృద్ధి చేశా

- నగరిలో ఆర్కె రోజా నామినేషన్

**చిత్తూరు,ఏప్రిల్19(శ్రీచక్ర) :**

నగరిలో వైసీపీ అభ్యర్థి ఆర్కె రోజా నామినేషన్ దాఖలు చేశారు. అంతకు ముందు నగరిలోని పుదుపేట వినాయక స్వామి ఆలయంలో ఆర్కె రోజా, సెల్వమణి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడే నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. అనంతరం అక్కడి నుంచి నగరి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ప్రదర్శనగా వచ్చారు. నగరి క్లాక్ టవర్ వద్ద మంత్రి రోజాకు వైసీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. బైరెడ్డి సిద్దార్థ రెడ్డి ర్యాలీలో పాల్గొన్నారు. తన కష్టాన్ని గుర్తించిన జగనన్న తనను చెల్లెలుగా భావించి అండగా నిలిచారని మంత్రి రోజా అన్నారు. తన సేవలకు గుర్తుగా మంత్రి పదవి ఇచ్చారన్నారు. మూడోసారి తనకు టికెట్ రాదని కొందరు ప్రచారం చేశారని.. అయితే జగన్ అండతో తాను నేడు నామినేషన్ వేస్తున్నట్లు చెప్పారు. తనకు నగరి ప్రజలు అండగా నిలిచారని కొనియాడారు. గత ఐదేళ్లలో సుమారు రూ.2 వేల కోట్ల పైగా సంక్షేమ, అభివృద్ధి పనులను నగరి నియోజకవర్గంలో చేపట్టినట్లు వివరించారు. ఈసారి తప్పకుండా హ్యాట్రిక్ విజయం సాధించి జగనన్నకు గిఫ్ట్‌గా ఇస్తానని ధీమా వ్యక్తంచేశారు. 10 వేల మెజారిటీతో గెలుస్తానని.. తన ఊపిరి ఉన్నంత వరకు ప్రజలకు అండగా ఉంటానన్నారు. నగరిలో వెన్నుపోటు రాజకీయాలు చేసే నాయకులకు మే 13 ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. సిఎం జగన్ సహకారంతో నగరి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. రోజాకు మద్దతుగా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్న బైరెడ్డి సిద్దార్థ రెడ్డి.. వైసీపీలో రోజా ప్రముఖ లీడర్ అన్నారు. కష్ట కాలంలో వైసీపీలోని కొందరు అమ్ముడు పోయారని, అయితే కష్టంకాలంలో కూడా రోజా పార్టీకి, జగన్‌కు అండగా నిలిచారన్నారు. నగరిలో ఆర్కె రోజా భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయం అన్నారు.



# జే..గన్ రెడ్డిని ఇంటికి పంపాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

ధ్వజమెత్తారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తామన్నారు.. తెచ్చారా? అని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి రాగానే.. స్థానిక సంస్థలకు ప్రాధాన్యమిస్తామని, గ్రామాల్లో సర్పంచ్‌లకే అధికారం ఉంటుందని హామీ ఇచ్చారు. కేంద్రంలో మళ్లీ వచ్చేది ఎన్డీయే ప్రభుత్వమేనని, కేంద్రం సహకారం కూడా రాష్ట్రానికి అవసరమన్నారు. 'వైకాపా పాలనలో ప్రజల ఆదాయం పెరిగిందా? విద్యపై పెట్టిన ఖర్చు ఎంత? వచ్చిన ఫలితాలేంటి? వైకాపా నేతలు దోచింది ఎంత? దాదుచుకున్నది ఎంత? రాష్ట్రంలోనే అత్యంత ధనికుడు జగన్. ఇష్టానుసారం భూములు దోచుకున్నారు. జగన్ చేసే పనులకు.. చెప్పే మాటలకు పొంతన ఉందా? రాయలసీమకు ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా ఇవ్వలేదు. ఒక్క పరిశ్రమ తెచ్చారా? ఒక్క ఉద్యోగం ఇచ్చారా? ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించకుండా పేదల ఆరోగ్యాలతో ఆడుకునే పరిస్థితి వచ్చిందని చంద్రబాబు మండిపడ్డారు. ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులను బంపర్ మెజారిటీతో రాష్ట్ర ప్రజలు గెలిపించబోతున్నారని చంద్రబాబు నాయుడు అన్నారు. ఎంపీటీసీని ఎంపీగా గెలిపించబోతున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్ర మార్చే కీలక తరుణమిది. ఏపీ ప్రజల భవిష్యత్‌ను మార్చే ఎన్నికలు ఇవి. ఆలూరు అదరగొట్టింది.. కర్నూలు సై అంటూ కాలు దువ్వింది. వైసీపీని చిత్తుగా ఓడించడం కూటమికే సాధ్యం. కేంద్రంలో మళ్లీ వచ్చేది ఎన్డీఏ ప్రభుత్వమే. కేంద్ర సహకారం కూడా ఏపీకి అవసరం. సాధారణ కార్యకర్తకు ఎమ్మెల్యే సీటు ఇచ్చిన ఘనత టీడీపీదే. ఎంపీటీసీని ఎంపీగా నిలబెట్టి గెలిపించబోతున్నాం. టీడీపీ అభ్యర్థులను బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబు అన్నారు. జగన్ పేరు మార్చి.. జే..గన్ రెడ్డిగా నామకరణం చేస్తున్నాను' అని చంద్రబాబు అన్నారు. అధికారం ఇస్తే అన్ని రంగాలను, వ్యవస్థలను ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. అధికారం ఇస్తే బాధ్యతగా ఉండాలని, జగన్‌రెడ్డి మాత్రం అహంకారంతో విర్రవీగుతున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పాలనలో ఏపీ అప్పులకుప్పగా మారిందని, రాష్ట్రంలో ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని దుస్థితి నెలకొందని మండిపడ్డారు. రాయలసీమకు ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మించలేదని విమర్శలు గుప్పించారు.

# చేనేత కార్మికులకు అండ

- బకాయిల కింద 50 కోట్లు విడుదల

హైదరాబాద్,ఏప్రిల్19(శ్రీచక్ర):

చేనేత కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ తెలిపింది. చేనేత కార్మికులకు చెల్లించాల్సిన బకాయిల్లో రూ.50 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. పెండింగ్‌లో ఉన్న మిగతా బకాయిలను కూడా వీలైనంత త్వరలోనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఏడాది బతుకమ్మ చీరలకు సంబంధించి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు రూ.351 కోట్ల బిల్లులు చెల్లించకుండా బకాయి పడింది. దీంతో వేలాది కార్మిక కుటుంబాలు ఆందోళనకు గురయ్యాయి. సిరిసిల్లలో కార్మికులు వరుసగా ఆందోళనలు చేయడంతో పాటు బకాయిలను చెల్లించి తమను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పలుమార్లు అక్కడి కార్మికులు, ఆసాములతో చర్చలు జరిపారు. కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని బకాయిలు విడుదల చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే బకాయిలను విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్థిక వెసులుబాటును దృష్టిలో పెట్టుకొని బకాయిలను క్లియర్ చేయాలని సూచించారు. నేతన్నలు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని, ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించేలా ఏర్పాట్లు చేస్తుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గడిచిన మూడు నెలల్లో సమగ్ర శిక్షా అభయాన్ యూనిఫాంల తయారీకి సుమారు రూ. 47 కోట్లు అడ్వాన్సుగా చెల్లించింది. నూలు కొనుగోలు మరియు సైజింగ్ కు రూ. 14 కోట్లు విడుదల చేసింది. వీటితో పాటు గతంలో ఉన్న బకాయిలకు సంబంధించి రూ.50 కోట్లు చెల్లింపులకు సీఎం తీసుకున్న నిర్ణయం నేత పరిశ్రమకు ఊరటనిచ్చినట్లయింది.

# ఎన్నికల ప్రచారం కోసం కెసిఆర్ బస్సుయాత్ర

- ఇసికి నివేదించిన బిఆర్ఎస్ ప్రతినిధి

హైదరాబాద్,ఏప్రిల్19(శ్రీచక్ర):

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ అధినేత, కె.చంద్రశేఖర్‌రావు ఈనెల 22 నుంచి మే 10 వరకు రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహించనున్నారు. కెసిఆర్ బస్సు యాత్రకు అనుమతి కోసం బిఆర్ఎస్ అధికార ప్రతినిధి కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి శుక్రవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్‌ను కలిశారు. ఈ మేరకు బస్సు యాత్ర వివరాలను వికాస్ రాజ్‌కు వాసుదేవా రెడ్డి అందజేశారు. కెసిఆర్ యాత్రకు తగిన భద్రత కల్పించాలని సిఇఒను కోరారు. యాత్రకు పోలీసుల సహకారం అందించేలా చూడాలని కోరారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అవసరమైతే కేంద్ర బలగాలను మోహరించి ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని వికాస్ రాజ్‌ను కోరినట్లు వాసుదేవరెడ్డి తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా చూడాలని వాసుదేవా రెడ్డి సిఇఒను కోరారు. బస్సు యాత్ర ద్వారా ప్రజలకు కెసిఆర్ భరోసా కల్పిస్తారన్నారు. పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేక పోయిందని వాసుదేవరెడ్డి ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాలే ప్రధాన అస్త్రాలుగా బిఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికల ప్రచారం చేపట్టనుంది. ఇదే సమయంలో పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల లబ్దిని వివరించేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పదేళ్ల తమ పాలనలో తీసుకున్న చర్యలను వివరిస్తూ, ప్రజల్లోకి వెళ్లేలా ప్రచార కార్యక్రమాలను బిఆర్ఎస్ సిద్ధం చేస్తోంది.

# వారికి ఓటేస్తే పథకాలన్నీ గల్లంతే

- దోచుకోవడానికి కూటమిగా వస్తున్న నేతలు
- రాష్ట్ర భవిష్యత్ కోసం వైసిపినే గెలిపించాలి
- ఫ్యాన్‌కు ఓటేస్తేనే పెన్షన్లు వస్తాయి
- ప్యాకేజీ స్టార్ మాటలు నమ్మకండి
- పెళ్లిళ్లతో వ్యవస్థను అవమానించిన పవన్
- బాబు కూటమితో జాగ్రత్త సుమా అన్న జగన్
- కాకినాడ మేం సిద్ధం సభలో బాబుపై వ్యంగ్యాస్త్రాలు

కాకినాడ,ఏప్రిల్19(శ్రీచక్ర):

ఇంటింటికి ప్రభుత్వ పథకాలు అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదేనని , పొరపాటున చంద్రబాబు కూటమికి ఓటేస్తే పథకాలన్నీ రద్దు అవుతాయని ఏపీ సీఎం వైఎస్ జగన్ ప్రజలను హెచ్చరించారు. చంద్రబాబు సాధ్యం కాని హామీలిస్తున్నాడని విమర్శించారు. రాష్ట్రాన్ని దోచుకునేందుకు కూటమిగా ఏర్పడ్డారని ఆరోపించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా కాకినాడ జిల్లాలో జరుగుతున్న మేమంతా సిద్ధం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కాకినాడ అచ్చంపేట జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు. కాకినాడలో ఉప్పొంగి ప్రవహిస్తున్న నిండు గోదావరి కనిపిస్తోందన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం వైసీపీని గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీకీ ఓటేస్తే రాష్ట్రంలో అమలవుతున్న పథకాలన్నీ కొనసాగుతాయని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పొరపాటున చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నీ రద్దవుతాయని అన్నారు. ఫ్యాన్‌కు ఓటేస్తే.. అవ్వతాతలకు రూ.3వేల పెన్షన్ వస్తుందని తెలిపారు. బాబుకు ఓటేస్తే జన్మభూమి కమిటీలతో దోచుకుంటారని విమర్శించారు. ఫ్యాన్‌కు ఓటేస్తే ఇంటింటికి పౌర సేవలు అందుతాయని పేర్కొన్నారు. బాబుకు ఓటేస్తే.. పశుపతి నిద్రలేచి వదలా బొమ్మాళి అంటాడని సీఎం జగన్ మండిపడ్డారు. 2014లో కూటమి తరఫున పోటీ చేసి ఇచ్చిన రుణమాఫీ, పొదుపు సంఘాల రుణమాఫీ, అర్హులైన వారికి మూడుసెంట్ల స్థలం ఇవ్వలేదని, సింగపూర్‌కు మించి నగరాలను నిర్మించలేదని ఆరోపించారు. ఈ సందర్భంగా జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు వద్ద ప్యాకేజీలు తీసుకున్నారని దుయ్యబట్టారు. పెళ్లిళ్ల పేరిట వివాహవ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్నారని అన్నారు. జ్వరం వచ్చినా హైదరాబాద్‌కు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకుంటూ పిఠాపురాన్ని అవమాన పరుస్తున్నాడని పేర్కొన్నారు. బాబు ప్రయోజనం కోసం సొంత పార్టీ అభ్యర్థులను సైతం మార్చివేస్తు న్నాడని ఆరోపించారు. ఎన్నికలకు కేవలం 25 రోజులే ఉన్నాయని.. జైత్రయాత్రకు సిద్ధమని ప్రజలంతా సింహగర్జన చేస్తున్నారని తెలిపారు. మంచి చేసిన మీ బిడ్డకు తోడుగా ఉండేందుకు మీరంతా సిద్ధమా? అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో పేదల వ్యతిరేక వర్గాన్ని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. పెత్తందారుల అనుకూల వర్గానికి, పేదల అనుకూల వర్గానికి క్లాస్ వార్ జరుగుతోందన్నారు సీఎం జగన్. మీరేసే ఓటు.. రాబోయే ఐదేళ్ల భవిష్యత్తని అన్నారు. జగన్‌కు ఓటేస్తే పథకాలన్నీ కొనసాగుతాయని తెలిపారు. ఇప్పటి వరకు రూ. 2 లక్షల 70 వేల కోట్లు పేదల ఖాతాల్లో వేశామని పేర్కొన్నారు. దోచుకోవడం, దాచుకోవడం బాబు మార్క్ పాలన అని మండిపడ్డారు. రెండు ఓట్లు ఫ్యాన్ మీద వేస్తే జగన్ మార్క్ పాలన కొనసాగుతోందన్నారు.జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై ఏపీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ సెటైర్లు వేశారు. చంద్రబాబు సిట్ అంటే.. సిట్.. స్టాండ్ అంటే స్టాండ్ అన్నట్లుగా దత్తపుత్రుడి పరిస్థితి ఉంటుందని విమర్శించారు. కాకినాడలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన మేమంతా సభలో పాల్గొన్న వైఎస్ జగన్.. బాబు ఏం చెప్పినా జీహుజూర్ అంటూ ప్యాకేజిస్టార్ ఉంటాడని ఎద్దేవా చేశారు. టీడీపీతో జనసేన, బీజేపీ పొత్తు పెట్టుకోవడంపైనా జగన్ విమర్శలు గుప్పించారు. ఇది వ్యక్తిత్వం ఉన్న పార్టీలు కలిస్తే ఏర్పడిన కూటమి కాదని.. మిగతా పార్టీల్లోకి చంద్రబాబు తన మనుషులను పంపితే ఏర్పడిన కూటమి విమర్శించారు. దత్తపుత్రుడు టికెట్లు ఇస్తే ఏర్పడిన కూటమి కాదు.. దత్తపుత్రుడికి ఎన్ని టికెట్లు ఇవ్వాలో.. ఆ టికెట్లలో ఎవరు పోటీ చేయాలో.. చివరకు ఆ ప్యాకేజి స్టార్ కూడా ఎక్కడ పోటీ చేయాలో కూడా చంద్రబాబు నిర్ణయిస్తేనే ఏర్పడిన పొత్తు అని అన్నారు. ఆ ప్యాకేజిస్టార్‌ను భీమవరం అంటే భీమవరం.. గాజువాక అంటే గాజువాక.. పిఠాపురం అంటే పిఠాపురం.. ఇలా బాబు తన ప్రయోజనం కోసం ఎక్కడ నిలబడాలంటే అక్కడ నిలబడతాడని విమర్శించారు. చంద్రబాబు సిట్ అంటే సిట్.. స్టాండ్ అంటే స్టాండ్, జగన్‌ను తిట్టు అంటే తిట్టు.. కొట్టు అంటే కొట్టు.. అన్నట్లు ప్యాకేజి స్టార్ పరిస్థితి ఉందని జగన్ విమర్శించారు. దత్తపుత్రుడా నీకు ఇచ్చేది 80 కాదు 20 సీట్లే అంటే దానికి కూడా జీ హుజూర్ అని ప్యాకేజి స్టార్ అన్నాడని ఎద్దేవా చేశారు. రాష్ట్రాన్ని హోల్‌సేల్‌గా దోచుకునేందుకు.. దోచుకునేది పంచుకునేందుకు చంద్రబాబు రాజకీయాలు చేస్తుంటే.. కులాన్ని హోల్‌సేల్‌గా బాబుకు అమ్మేయగలననే భ్రమతో ప్యాకేజి స్టార్ రాజకీయం చేస్తున్నారని జగన్ విమర్శించారు. ఈ ప్యాకేజి స్టార్‌కు మన రాష్ట్రం అంటే ఎంతో చులకన అని అన్నారు. జ్వరం వస్తే పిఠాపురం వదిలి హైదరాబాద్ వెళ్లిపోయే అంత చులకన అని విమర్శించారు. ఇంతకుముందు ప్యాకేజిస్టార్‌కు పాలకొల్లు, భీమవరం, గాజువాక మూడు అయ్యాయి.. ఇప్పుడు పిఠాపురం నాలుగోది అని.. ఏ ప్రాంతమైనా ప్రేమ ఉండదని అన్నారు. ఈ మ్యారేజి స్టార్‌కు ఏ భార్య అయినా ప్రేమ ఉండదని పేర్కొన్నారు. పెళ్లిళ్లే కాదు.. ఇప్పుడు నియోజకవర్గాలు కూడా నాలుగు అయ్యాయని అన్నారు. ఏ ప్రాంతంపైనా ప్యాకేజి స్టార్‌కు ప్రేమ ఉండదని అన్నారు. ' పెళ్లికి పిఠాపురం వెళ్తూ వెనుకటికి ఒకడు పిల్లికి సంకల పెట్టుకుని వెళ్లాడు అనేది ఒక సామెత.. ఆ పిల్లిని సంకల పెట్టుకుని వెళ్లింది ఎవరనేది ఇప్పటిదాకా ఎవరికీ అర్థం కాలేదు. కానీ ఇప్పుడు అర్థమయ్యింది.. చంద్రబాబు తన చంకన ఉన్న పిల్లిని ఇప్పుడు పిఠాపురంలో వదిలాడు అని. ఇదీ గాజు గ్లాసు పరిస్థితి' అని ఎద్దేవా చేశారు. ఈ గ్లాసుతో గటగట తాగేది చంద్రబాబు.. దాన్ని తోమి.. తుడిచి.. బాబుకు మళ్లీ అందించేది మాత్రం ఈ ప్యాకేజి స్టార్ అని ఎద్దేవా చేశారు.

# ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఖాయం

- జూన్9న రాహుల్ ప్రధాని కావడం తథ్యం
- కెసిఆర్, మోడీ తెలంగాణను దోచుకున్నారు
- మానుకోటలో కాంగ్రెస్ జెండా ఎగరాలి
- రైతులకు రుణమాఫీ, 500 బోనస్ ఇచ్చి తీరుతాం
- తెలంగాణలో పదేళ్లు కాంగ్రెస్‌దే ప్రభుత్వం
- కెసిఆర్ ఆటలు ఇక సాగనీయం అన్న రేవంత్

మహబూబాబాద్,ఏప్రిల్19(శ్రీచక్ర):

ఎర్రకోటపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని, రాహుల్‌గాంధీ ప్రధానిగా జూన్ 9న ప్రమాణస్వీకారం చేయడం ఖాయమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించడం చాలా అవసరమన్నారు. అలాగే ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఆగస్ట్ 15లోగా 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. అలాగే 500 రూపాయల బోనస్‌తో ధాన్యం కొనుగోలు చేస్తామని అన్నారు. శుక్రవారం సాయంత్రం మహబూబాబాద్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఇచ్చన ఆరు గ్యారెంటీల్లో ఐదు అమలు చేశామని అన్నారు. మీరు ఓటేస్తే కాంగ్రెస్ ఎంపిగా బలరామ్ నాయక్ గెలిచి రాహుల్ ప్రధానిగా అయ్యేందుకు తోడ్పడుతాడని అన్నారు. విభజన చట్టం ప్రకారం.. రాష్ట్రానికి ప్రకటించిన హామీలను భాజపా సర్కారు నెరవేర్చలేదన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. కాజీపేటకు రావాల్సిన కోచ్ ఫ్యాక్టరీని మోదీ.. లాతూర్‌కు తరలించుకుపోయారని ధ్వజమెత్తారు. ఇలాంటి వాళ్లను లాత్ తన్నాలని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో కేడీని బండకేసి కొట్టారని, ఈ ఎన్నికల్లో మోడీని కొట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉంటుందని, తమను ఎవ్వరూ ఏమీ చేయలేరని అన్నారు. మానుకోటలో అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కోరారు. మానుకోట కాంగ్రెస్ పార్టీకి ఎప్పటికీ కంచుకోట. ఎంపీ ఎన్నికల్లోనూ సీపీఐ, సీపీఎం, జనసమితి పార్టీల మద్దతు తీసుకున్నాం. అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌ను బండకేసి కొట్టారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన మోదీని కూడా గద్దె దించాలి. రాష్ట్రంలో కేసీఆర్ దోపిడీకి దిల్లీలో మోదీ సహకరించారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల దోపిడీ జరిగినా మోదీ చూస్తూ కూర్చున్నారు. అధికారంలోకి వచ్చిన పదేళ్ల తర్వాత మోదీ ప్రభుత్వం రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీ ప్రకటించింది. తెలంగాణ ఏర్పాటును ప్రధాని మోదీ ఎన్నోసార్లు అవమానించారు. రాష్ట్ర ఏర్పాటు చెల్లదని పార్లమెంట్ సాక్షిగా అన్నారు. రాష్ట్ర ఏర్పాటునే ప్రశ్నించిన భాజపాకి ఎందుకు ఓటు వేయాలన్నారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఖర్చు చేసిన మోదీ సర్కార్.. మేడారం జాతరకు రూ.3 కోట్లు మాత్రమే ఇచ్చింది. భారాస- భాజపా కుమ్మక్కయ్యాయి. కవిత బెయిల్ కోసం మోదీతో కేసీఆర్ చేతులు కలిపారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఆయన కాళ్లదగ్గర కేసీఆర్ తాకట్టు పెట్టారు. 42 ఎంపీ సీట్లు ఉన్న తెలుగు రాష్ట్రాలకు ఒకే ఒక్క కేంద్ర మంత్రి పదవి ఇచ్చారు. తెలంగాణ ఇస్తే.. ఏపీలో పార్టీకి నష్టమని తెలిసి కూడా సోనియాగాంధీ రాష్ట్రం ఇచ్చారు. కొన్ని నెలలపాటు మణిపుర్ మండిపోతుంటే మోదీ అటువైపు కూడా వెళ్లలేదు. రాహుల్ మాత్రం మణిపుర్ వెళ్లి అందరితో మాట్లాడారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్న మోదీ.. ఖర్చులు మాత్రమే రెట్టింపు చేశారని సీఎం విమర్శించారు. వచ్చే పదేళ్లపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని, ఇచ్చిన హామీలు నెరవేర్చి ప్రజాపాలన అందిస్తామని రేవంత్ పునరుద్ఘాటించారు. ఈ సభలో కేసీఆర్, మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దిగిపో దిగిపో అంటున్నావ్... ఉత్తగ వచ్చామా బిడ్డా అని కేసీఆర్‌కు రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని జోస్యం చెప్పారు. ఆగష్టు 15వ తేదీలోగా రైతులకు రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రైతులకు రూ. 500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో మహబూబాబాద్ ప్రాంతం విధ్వంసమైందని దుయ్యబట్టారు. తండ్రి రెడ్యానాయక్‌ను ఇంటికి పంపినట్టే బిడ్డ మాలోతు కవితను కూడా ఇంటికి పంపాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ ప్రాంత ప్రజలను ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకి లేదని చెప్పారు. తల్లిని చంపి బిడ్డను ఇచ్చారని మోదీ తెలంగాణను అవమాన పరిచారని ధ్వజమెత్తారు. అప్పుడు పార్లమెంట్‌లోతానే ప్రత్యక్ష సాక్షినని గుర్తుచేశారు. మేడారం మహాజాతరకు జాతీయ గుర్తింపు ఇవ్వబోమని చెప్పిన బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి ఓట్లు అడగడానికి సిగ్గు లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ ఢిల్లీలో రైతులను మోదీ ప్రభుత్వం కాల్చి చంపిందని ఆరోపించారు. 100రోజుల్లో ఐదు గ్యారంటీలు అమలు చేశామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మంత్రులు సీతక్క, పొంగులేటి, తుమ్మల మాట్లాడుతూ కాంగ్రెస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్రాన్ని దోచుకుని కుటుంబ పాలనకు శ్రీకారం చుట్టిన బిఆర్ఎస్‌ను పార్లమెంట్ ఎన్నికల్లోనూ బొందపెట్టాలన్నారు. వరంగల్ కారం రుచి కెసిఆర్‌కు చూపాలని పొంగులేటి అన్నారు.

# మేరిగ మురళి అన్నను ఆదరించి గెలిపించండి





- నల్లపరెడ్డి.వినోద్ కుమార్ రెడ్డి

కోట, ఏప్రిల్ 19 (శ్రీచక్ర) :

గూడూరు వైసీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ.మురళి అన్నను ప్రతిఒక్కరూ ఆదరించి గెలిపించండని వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని పలు చోట్ల ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో మేరిగ. మురళి తనయుడు మేరిగ. రేవంత్ చక్రవర్తి పాల్గొని వైసీపీ పార్టీలో అభివృద్ధి ని గుర్తు చేసుకుని మరలా వైసీపీ తరపున గూడూరులో పోటీ చేస్తున్న తమ నాన్న మేరిగ.మురళి ని గెలిపించాలని కోరడం జరిగింది.అయితే కోట పట్టణ ప్రజలు రేవంత్ చక్రవర్తి ని ఆప్యాయంగా ఆదరించారు.ఈ కార్యక్రమం లో కోట బిట్ టు ఎంపిటిసి షేక్.మొబీన్ బాష,అద్దాల శివకుమార్,సర్పంచ్ ఇండ్ల వెంకటరమణమ్మ,ఉప సర్పంచ్ గాది భాస్కర్, తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు,నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు చంద్రబాబుతో గ్యారెంటీ






● ఇంటింటి ప్రచారంలో టీడీపీ నేతలు వెల్లడి

**పెద్దకడబూరు, ఏప్రిల్ 19 (శ్రీచక్ర) :**

రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు చంద్రబాబుతోనే గ్యారెంటీ అని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ యువనేత రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం పె మండల పరిధిలోని కంబళదిన్నె గ్రామంలో మంత్రాలయం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి తరుపున గ్రామ నాయకులు భీమ్ రాయుడు, తాయన్న ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీకి ఓటు వేస్తే భవిష్యత్తుకు వేసినట్లేనని సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి రాబోయే రోజుల్లో చంద్రబాబు అమలు చేసే ఆరు గ్యారెంటీ పథకాలు గురించి ప్రజలకు వివరిస్తూ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డికి, ఎంపీ అభ్యర్థి కురువ నాగరాజుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంటి తలుపు తడుతూ చంద్రబాబు ప్రవేశపెట్టే ఆరు గ్యారంటీల కరపత్రాలను ప్రతి ఆడపడుచులు, అన్నదమ్ములకు అందజేస్తూ అవ్వాతాతలకు, వికలాంగులకు పింఛన్ గురించి చెబుతూ టీడీపీకి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు రమాకాంతరెడ్డి, రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కంబళదిన్నె గ్రామంలో ఏ వీధికి వెళ్లినా రోడ్డు డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బాలనాగిరెడ్డి కంబళదిన్నె గ్రామ ప్రజల సమస్యలను గాలికి వదిలేశారని దుయ్యబట్టారు. ఇక్కడి పారిశుద్ధ్యం పూర్తిగా లోపించడంతో ఇక్కడి ప్రజలు పలు రోగాల బారిన పడినా పట్టించుకొనే నాథుడే కరువయ్యారని విమర్శించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే కంబళదిన్నె గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**వైసీపీ నుండి టీడీపీలో చేరిక**

**జాలవాడి గ్రామానికి చెందిన**

మూడు కుటుంబాలు వైసీపీ కార్యకర్తలు సద్దుల నరసింహులు, సద్దుల భీమేష్, సద్దుల శివ మంత్రాలయం తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్రరెడ్డి సోదరులు రామకృష్ణారెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వీరికి రామకృష్ణారెడ్డి పార్టీ కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బసలదొడ్డి ఈరన్న, కోడిగుడ్ల ఏసేపు, గోనుమాను నరసన్న, వీరేష్ గౌడ్, యంకన్న, లక్ష్మన్న, నరసన్న, రామన్న, సందీప్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ మాయ మాటలు నమ్మి మరోమారు మోసపోవద్దు




**ఇంటింటి ప్రచారంలో వైసీపీ నేతలు**

**పెద్దకడబూరు, ఏప్రిల్ 19 (శ్రీచక్ర) :**

టీడీపీ అధినేత చంద్రబాబు మాయ మాటలు నమ్మి మరోమారు మోసపోవద్దని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం పెద్దకడబూరు మండలంలోని కల్లుకుంట గ్రామంలో మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తరుపున గ్రామ సర్పంచ్ ఇస్మాయిల్, వైసీపీ నేత సత్యగౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించి, ఈ సంక్షేమ పథకాలు మళ్లీ మీ ఇంటి వద్దకు రావాలంటే మే 13న జరిగే ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలనాగిరెడ్డికి, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్యకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. టీడీపీ నేతల మాయ మాటలు నమ్మి టీడీపీకి ఓటు వేస్తే మళ్లీ పాత రోజులు వస్తాయని ప్రజలకు వివరించారు. టీడీపీకి ఓటు వేస్తే మళ్లీ జన్మభూమి కమిటీలు వచ్చి మిమ్ములను దోచేస్తాయని గుర్తు చేశారు. చంద్రబాబు ప్రకటించిన ఆరు గ్యారెంటీలు బూటమని, వాటన్నింటిని సీఎం జగన్ గత ఐదేళ్లుగా అమలు చేశారని తెలిపారు. జగన్ పథకాలనే చంద్రబాబు కాఫీ కొట్టి ఆరు గ్యారెంటీల పేరుతో మీ ముందుకు వచ్చి ఓటు అడుగుతున్నారని మోసపోవద్దని హితవు పలికారు. సంక్షేమం, అభివృద్ధి రెండూ పేదలకు అందాలంటే జగన్ కు మళ్లీ పట్టం కట్టాలని కోరారు. మంత్రాలయం నుండి నాల్గోసారి ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గజేంద్రరెడ్డి, రఘురామ్, కేజీ శివన్న, పూజారి ఈరన్న, చంద్రశేఖర్, విజేయేంద్రరెడ్డి, నరవ రాజశేఖర్ రెడ్డి, శివరామిరెడ్డి, నవీన్ రెడ్డి, ముక్కరన్న, అర్లప్ప, కేపీ యల్లప్ప, జాము అంజినయ్య, నాగేష్, సుధాకర్, లోకయ్య, ప్రసాద్, కొరవ సుందరం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## టిడిపిలో చేరిన నందికొట్కూర్ ఎమ్మెల్యే సోదరుడు తోగూరు రాజశేఖర్



**కర్నూలు, ఏప్రిల్ 19 (శ్రీచక్ర):**

నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ సోదరుడు తోగూరు రాజశేఖర్ తెలుగుదేశం పార్టీలో చేరారు. శుక్రవారం నగరంలోని 48వ వార్డులో వైసీపీ సీనియర్ నాయకుడైన ఈయన కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టి.జి భరత్ ఈయనకు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తోగూరు రాజశేఖర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందన్న నమ్మకంతో పార్టీలో చేరినట్లు చెప్పారు. కర్నూల్లో టి.జి భరత్ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దేవా, స్వామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు వాలెంటీర్లు రాజీనామా

**పెద్దకడబూరు, ఏప్రిల్ 19 (శ్రీచక్ర) :**



పెద్దకడబూరు మండల పరిధిలోని పీకలపెట్ట, బాపులదొడ్డి గ్రామాలకు చెందిన నలుగురు వాలెంటీర్లు తమ రాజీనామా పత్రాలను శుక్రవారం పీకలబెట్ట గ్రామ సచివాలయంలో పంచాయతీ సెక్రటరీ మద్దిలేటికి అందజేశారు. పీకలబెట్ట గ్రామానికి చెందిన నక్కల వీరేష్, మూలింటి నాగరాజు, కురువ మల్లికార్జున, బాపులదొడ్డి గ్రామానికి చెందిన కేశవరెడ్డి అనే నలుగురు వాలెంటీర్లు తమ పోస్టులకు రాజీనామా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో తాము నిస్వార్థంగా పేదలకు సేవలు చేస్తుంటే ప్రతిపక్ష పార్టీలు తమపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ రాజీనామా చేస్తున్నామని ప్రకటించారు.

## కర్నూలు స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎం. శ్రీహర్ష నామినేషన్




**కర్నూలు స్పోర్ట్స్, ఏప్రిల్ 19 (శ్రీచక్ర) :**

కర్నూలు అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా ఎం. శ్రీహర్ష తన నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం ఆయన తన నామినేషన్ పత్రాలను కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, కర్నూలు నగర పాలక కమీషనర్ భార్గవ్ తేజా కు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కర్నూలు అభివృద్దే ధ్యేయంగా కృషి చేస్తున్న తనకు చట్ట సభలకు పంపాలని విజ్ఞప్తి చేశారు. ఈయన వెంట కర్నూలు ప్రగతి సమితి ప్రతినిధులు శ్రీనివాసులు, హరినాథ్ గౌడ్, డాక్టర్ మధు రాఘవేంద్ర, ప్రేమ్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు



**మంత్రాలయం, ఏప్రిల్ 19 (శ్రీచక్ర) :**

సార్వత్రిక ఎన్నికల నిర్వహణ కు సంభందించి జిల్లా నియమితులైన ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ బడాదియా శుక్రవారం మంత్రాలయం వచ్చారు. వీరు మంత్రాలయం ఎన్నికల రిట్నరింగ్ అధికారి మురళి, మంత్రాలయం తహశీల్దార్ శ్రీ ధర్ మూర్తి, అసిస్టెంట్ ఎక్సపెన్డిచర్ అధికారులు సమావేశం నిర్వహించారు. ఎన్నికల ఖర్చు అంచనా వివరాలు, దస్త్రాల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. అనంతరం చిలకలడోణ గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్టి చెక్ పోస్టు ను తనిఖీ చేశారు. వీరి వెంట ఎన్నికల అధికారులు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలకు రూ.988 కోట్ల విడుదల చేసినందుకు హర్షం

- గతంలో దొంగలించిన రూ.8629 కోట్లను వెంటనే విడుదల చేయాలి
- ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి

**కర్నూలు, ఏప్రిల్ 19(శ్రీచక్ర) :**



కేంద్రం ప్రభుత్వం 15 ఆర్థిక సంఘం ద్వారా 2023- 24వ సంవత్సరానికిగాను రెండో విడత రూ.988 కోట్ల పంపితే వాటిని రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అకౌంట్లో వేయకుండా దొంగిలించి దారి మళ్ళించాలని ప్రయత్నం చేస్తే వెంటనే ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్వర్యంలో సర్పంచుల సంఘం ప్రతినిధి బృందం ఈనెల 15వ తారీఖున ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనాని కలిసి కంప్లైంట్ చేయడం జరిగిందనీ ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు స్పందించిన ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా వెంటనే చర్యలు తీసుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ నిధులు విడుదల చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నాము. అంతేకాకుండా గతంలో దొంగిలించిన గ్రామ పంచాయతీల నిధులు రూ.8629 కోట్ల వెంటనే గ్రామ పంచాయతీల పి. ఎఫ్.ఎం.ఎస్ అకౌంట్లో విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. అదేవిధంగా సర్పంచుల మరియు గ్రామాల సమస్యల పైన ఈ నెల 20 వ తేదీన శనివారం రోజున విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం నందు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కావున రాజకీయ పార్టీల ప్రతినిధులు, రాజకీయాలకతీతంగా సర్పంచులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము.

## అనుమానాస్పద వ్యక్తి అరెస్టు



**మంత్రాలయం, ఏప్రిల్ 19 (శ్రీచక్ర) :**

మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠం ఆవరణలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని మఠం సెక్యూరిటీ, ఆర్మీడ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది శుక్రవారం పట్టుకున్నారు. ఎస్సై గోపీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం, బళ్లారి జిల్లా, సోమసముద్ర గ్రామానికి చెందిన బారికె సూరి మఠం ఆవరణ పరిసరాల్లో అనుమానంగా తిరుతుండగా మఠం సెక్యూరిటి అదుపులోకి తీసుకుని విచారించారు. అతని దగ్గర బ్యాగు లభ్యమైందని ఇవి దొంగతనం చేసినట్లు సెక్యూరిటి సిబ్బంది తెలిపారు. పట్టుకన్న దొంగను స్థానిక ఏపీ టూరిజం పోలీసులు అప్పగించినట్లు సెక్యూరిటి సూపర్ వైజర్ కు అప్పగించారు. అయితే ఆయన స్థానిక పోలీసు స్టేషన్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారి ముందు హాజరు పరిచామని తెలిపారు.

## రెండు ఇండిపెండెంట్ నామినేషన్లు దాఖలు




**మంత్రాలయం, ఏప్రిల్ 19 (శ్రీచక్ర) :**

145 - నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో బీసీ వర్గానికి చెందిన రెండు ఇండిపెండెంట్ నామినేషన్లు దాఖలు అయినట్లు మంత్రాలయం తహసీల్దార్, ఏఈ ఆర్వో శ్రీధర మూర్తి తెలిపారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో కోసిగి మండలం కోర్మన్ పేట గ్రామానికి చెందిన బీసీ అభ్యర్థి, గుడిసె రామాంజనేయులు, పెద్దకడుబూరు మండలం హనుమాపురం గ్రామానికి చెందిన బీసీ అభ్యర్థి చక్కెర పరమేష్ నామినేషన్లు వేశారని చెప్పారు.




# తెలుగుదేశం పార్టీలో చేరిన బంగారుపేట వాసులు

**నాకు ఒక్క అవకాశం ఇవ్వండి టీ జీ భరత్**

**కర్నూలు, ఏప్రిల్ 19 (శ్రీచక్ర):**

కర్నూలు నగరంలోని బంగారుపేటకు చెందిన యువకులు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. శుక్రవారం మాజీ కార్పోరేటర్ ఎన్.ఎస్ జెల్లీ, వినోద్, సచిన్, విజయ్, తదితరులు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ కార్యాలయంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టి.జి భరత్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బంగారుపేటకు చెందిన మహిళలు భాగ్యశ్రీ, శుభశ్రీ, నాగలక్ష్మి, సుల్తానా, తదితరులు టి.జి భరత్‌ను కలిసి సంపూర్ణ మద్దతు తెలిపారు. టి.జి భరత్ వెంట నడుస్తామన్నారు. అనంతరం మహిళలు టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వారితో టి.జి భరత్ మాట్లాడుతూ బంగారుపేటలో పేరుకుపోయిన సమస్యలను తాను గెలిచిన తర్వాత తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి మంచి భవిష్యత్తును ఇస్తానని పేర్కొన్నారు. బంగారుపేట ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకి జై కొడుతున్నారన్నారు. ఎన్నికల్లో భారీ మెజారిటీ తీసుకురావాలని ఆయన పార్టీలో చేరిన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి ఆర్షద్, టిడిపి నేతలు శ్రీనివాస రెడ్డి, సురేష్, శేఖర్, సత్యం గౌడ్, రేష్మ, ఏలియా, ఎల్లు, రవి, శ్రీనివాసులు, హరీష్‌గౌడ్, విజయ్, జాన్, శేఖర్, మద్ది, తదితరులు పాల్గొన్నారు.

**సంక్షేమ పథకాలన్నీ మళ్లీ అమలుచేస్తాం.. టి.జి భరత్**

తమ తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ముస్లింలకు గతంలో తాము అందించిన సంక్షేమ పథకాలన్నీ మళ్లీ తిరిగి అమలుచేస్తామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. ఆయన కార్యాలయంలో నగరంలోని 11వ వార్డుకు చెందిన షాకీర్, రిజ్వానా, ముబీనా, మైమున్నీసాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. టి.జి భరత్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లింల ఓట్లను కొల్లగొట్టేందుకు వైసీపీ నేతలు తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముస్లింల రిజర్వేషన్లు తీయబోదన్నారు. వైసీపీ నేతల పుకార్లు నమ్మొద్దని ఆయన వారిని కోరారు. రంజాన్ తోఫా, దుల్హన్‌తో పాటు ఇతర పథకాలు అమలు చేసి ముస్లింల అభివృద్ధికి టిడిపి కృషి చేసిందన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక వీటన్నింటిని తిరిగి తీసుకొస్తామని ఆయన పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారిలో షాహిన్, హసీనా, షాజహా, షంషీన్, రేష్మ, ఫర్హీన్, ఫిర్దోస్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనాయకుడు హైదర్ హుశేన్, తదితరులు పాల్గొన్నారు.



# ముందుగా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని తర్వాత మిగతా వాటి కోసం పోరాడాలి





- **రాజ్యసభ మాజీ సభ్యులు టీ. జీ. వెంకటేష్**

**కర్నూలు, ఏప్రిల్ 19(శ్రీచక్ర):**

ఏ ప్రభుత్వంలో అయినా ముందుగా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని మిగతా వాటి కోసం పోరాడాలని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. శుక్రవారం కర్నూల్ నగరంలో ఏర్పాటుచేసిన ప్రసూన లా కాలేజ్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన దత్త విజయానంద తీర్థ స్వామి జీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ రాయలసీమలో ఎక్కడా లేనివిధంగా కర్నూల్ నగరంలో న్యాయ కళాశాలను ఏర్పాటు చేసి సొంత భవనం ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. ఏ ప్రభుత్వంలో అయినా ముందుగా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆ తరువాత మిగతా అంశాల కోసం పోరాడాలని సూచించారు. తాను రాయలసీమ హక్కుల ఐక్యవేదిక ద్వారా ఈ ప్రాంత అభివృద్ధి కోసం పోరాటం చేశానని వివరించారు. అందరి సహకారంతో సమైక్యాంధ్ర ఉద్యమాన్ని కూడా ముందుకు తీసుకువెళ్లామని వివరించారు. గతంలో రాయలసీమ ప్రాంతంలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వం ముందుకు వచ్చిందనివివరించారు. అయితే ఈ ప్రాంతంలో రెండు వర్గాల వాదనలు ఉన్నాయని ఒకవేళ హైకోర్టు బెంచ్ కి ఒప్పుకుంటే హైకోర్టు రాకుండా అడ్డుకున్నారని అపవాదు తనపై వేసే అవకాశం ఉన్న నేపథ్యంలో తాను ఈ అంశానికి దూరంగా ఉన్నట్లు వివరించారు. అయితే ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం హైకోర్టు ఏర్పాటు చేసేందుకు అంగీకరించిందని తద నంతరం హైకోర్టు ఏర్పాటు అంశంపై సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిందని వివరించారు. ముందుగా ముందుగా చెప్పిన ప్రకారం హైకోర్టు బెంచి ఏర్పాటుకు అంగీకరించి తర్వాత హైకోర్టు కోసం పోరాడి ఉంటే బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డారు. కర్నూలు నగర ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు వీలుగా తాను తుంగభద్ర నదిలో చెక్ డాం కం బ్రిడ్జికి రూ.100 కోట్లతో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మంజూరు చేయించానని. ఇందుకు సంబంధించిన డబ్బులు కూడా బ్యాంకులో డిపాజిట్ చేయించిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే ప్రభుత్వం మారడంతో ఈ ప్రతిపాదన స్థానంలో ఎక్కడో 100 కిలోమీటర్ల దూరం నుంచి పైపులో నీటిని తీసుకువచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారని చెప్పారు .అలా కాకుండా తాను ముందుగా చెప్పిన ప్రకారం చెక్ డాం కం బ్రిడ్జి పనులు పూర్తి చేసి ఉంటే కర్నూలు నగరానికి శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కారం అయి ఉండేదని, తదనంతరం పైపుల ద్వారా నీటిని తెచ్చుకునే ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. తాను సమైక్యాంధ్ర ఉద్యమం చేసే సమయంలో రాయలసీమలో హైకోర్టు పెట్టాలని, మినీ సచివాలయం నిర్మించాలని, శాసనసభ సమావేశాలను ఇక్కడ కూడా నిర్వహించాలని ప్రతిపాదన చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు .ప్రజలు ఎన్నికల సమయంలో మంచివారిని ఈ ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడే వారిని గుర్తించి ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. వరదల వంటి ప్రకృతి వైపరీత్యాలు వచ్చిన సమయంలో ప్రజలు సురక్షితంగా బయటపడింది వీళ్లుగా రింగ్ రోడ్డు నిర్మాణానికి తాను శ్రీకారం చుట్టానని అయితే ప్రభుత్వం మారడంతో ఆ పనులు మధ్యలో ఆగిపోయాయని చెప్పారు. ఈ సందర్భంగా స్వంత భవనం ఏర్పాటుచేసిన ప్రసూన లా కళాశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధినేతలు వంకి ప్రసూన, డాక్టర్ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# లొద్ది పల్లె గ్రామస్తులు వైఎస్ఆర్‌సీపీలో భారీ చేరికలు





**ఓర్వకలు, ఏప్రిల్ 19 (శ్రీచక్ర) :**

పాణ్యం పరిధిలోని ఓర్వకల్ మండలం :లొద్దిపల్లె గ్రామం లోని దాదాపు 50 తెలుగుదేశం పార్టీ కుటుంబాలు లొద్దిపల్లె గ్రామ సర్పంచ్ పుష్పమ్మ, ఎంపీటీసీ నాగ శిరీష,వైఎస్సార్ సీపీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, నాగేంద్ర రెడ్డి,రాజేశ్వర రెడ్డి,వీర భద్ర రెడ్డి ఆధ్వర్యంలో పాణ్యం ఎమ్మెల్యే మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు.నారాయణరెడ్డి, లింగన్న,నారాయణ, నడిపి స్వాములు,రఘు,పి రాముడు,సుంకన్న,కిషోర్, యోహాను,జేమ్స్ మరియు వీరితో పాటు 50 కుటుంబాలు ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.వీరికి ఒక్కొక్కరికి ఎమ్మెల్యే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

# రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తాం





- 22వ వార్డు ఆరోరా నగర్‌లో టీజీ భరత్ భరోసా యాత్ర

**కర్నూలు, ఏప్రిల్ 19(శ్రీచక్ర):**

చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని 22వ వార్డు ఆరోరా నగర్‌లో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర చేపట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి పెద్దలు, మహిళలు, యువతను కలిసి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతోపాటు రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. కర్నూల్‌లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలన్నింటిని దగ్గర నుంచి చూసిన అనుభవంతో తాను ఆరు గ్యారెంటీలు రూపొందించినట్లు టీజీ భరత్ తెలిపారు. ఐదేళ్లలో ఈ 6 గ్యారెంటీలు అమలు చేసి కర్నూలు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తానన్నారు. ప్రతి వీధికి తాగునీటిని తీసుకొచ్చి ప్రజల దాహాన్ని తీరుస్తానని.. తాగునీటి సమస్యలు చెప్పిన మహిళలకు ఆయన హామీ ఇచ్చారు. ఇక యువత భవిష్యత్తును బాగు చేసేందుకు కర్నూలుకు పరిశ్రమలు తీసుకొస్తానని యువతతో చెప్పారు. ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లకుండా స్థానికంగా ఉద్యోగాలు కల్పించేందుకు చొరవ తీసుకుంటానన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి మెగా జాబ్ మేళా నిర్వహిస్తానని టీజీ భరత్ హామీ ఇచ్చారు. ఈ ఐదేళ్లలో రాష్ట్రం ఎంతో వెనుకబడిపోయిందన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక మళ్లీ రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తారని టీజీ భరత్ తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎంపీ, ఎమ్మెల్యే రెండు ఓట్లు తెలుగుదేశం పార్టీకి వేసి గెలిపించాలన్నారు. కర్నూలు నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా తాను ముందుండి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ సమస్యలు, అర్హులకు పింఛన్లు అందకపోవడం ఇలా నగరంలో ఏ వీధికి వెళ్లినా సమస్యలు ఉన్నాయన్నారు. తనను గెలిపిస్తే వీటన్నింటిని తప్పకుండా పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంఛార్జి అర్షద్, టీడీపీ నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, వార్డు ఇంఛార్జి శ్రీధర్, సీనియర్ నాయకులు మోయిన్ బాష, బూత్ ఇంఛార్జీలు సూర్య ప్రకాష్, దీపిక, వంశీ, విష్ణు, సాయి, చైతన్య గీత, వనిత కుమారి, రంగనాథ్, కళ్యాణ్, చంద్రశేఖర్, బాలు, ఈశ్వర్, మల్లిఖార్జున, షణ్ముక క్రిష్ణ, జగదీష్, పుష్పావతి, నాగేశ్వరరావు, గోపి, నితిన్, శ్రీనివాస్, బాస్కర్, హరిక్రిష్ణ, హమీద్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కాపు ద్రోహి! : రాష్ట్ర కాపు జేఏసీ





**రామచంద్రపురం, ఏప్రిల్ 19 (శ్రీచక్ర) :**

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కాపు కుల ద్రోహి అని కాపు కులానికి తీరని అన్యాయం చేశారని కాపు జేఏసీ నాయకుడు ఆకుల రామకృష్ణ అన్నారు .శుక్రవారం రామచంద్రపురం పట్టణంలో స్థానిక విలేకరులతో మాట్లా డుతూ కాపు కార్పొరేషన్ నిర్వీర్యం చేయడమే కాకుండా కాపులకు తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ఈ డబ్ల్యూ ఎస్ కోటాలోని రిజర్వేషన్ కూడా అన్యాయం గా ఎత్తివేసి కాపు ద్వేషిగా చరిత్రకి ఎక్కారని విమర్శించారు .గత టిడిపి ప్రభుత్వంలో కాపు కార్పొరేషన్ ద్వారా చిరు వ్యాపారులకు రెండు లక్షల రూపాయలు సబ్సిడీతో కూడిన రుణాలు అందజేసింది అని కాపు విద్యార్థులకు విదేశీ విద్య అందించిందని కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన 10 శాతం రిజర్వేషన్లు ఆయా రాష్ట్రాలు ఇష్టానుసారం అమలు చేసుకోవచ్చని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసినప్పటికీ కాపులను ఆర్థికంగానూ సామాజికంగానూ బలహీనపరచాలని దురుద్దేశంతో రిజర్వేషన్ అమలు చేయలేదని విమర్శించారు ప్రముఖ కాపు నాయకుడు వాసిరెడ్డి ఏసుదాసు మాట్లాడుతూ కాపులకు ఇస్తానన్న ఐదు శాతం రిజర్వేషన్ ఇవ్వకపోవడంతో రాష్ట్ర సచివాలయ ఉద్యోగులు గా కాపు యువతకు అవకాశం లేకుండా చేశారని దీంతో సుమారు 13 వేల మంది ఉద్యోగ అవకాశాలు కోల్పోయారని విమర్శించారు .మరో కాపు జేఏసీ నాయకుడు ఆరేటి శ్రీకృష్ణ మాట్లాడుతూ రాజ్యాలను పరిపాలించి భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన శ్రీకృష్ణదేవరాయల పేరు ఒక జిల్లాకు కూడా పెట్టకుండా అలాగే స్వతంత్ర సమరయోధుడు కన్నెగంటి హనుమంతు లాంటి ఎందరో కాపు ప్రముఖులు పేర్లు. ఒక జిల్లాకు కూడా పెట్టకపోవడం ఆయనకు కాపు కులం మీద ఉండే ద్వేషాన్ని తెలియజేస్తుంది అన్నారు. ఇదే సమావేశంలో రేవు శ్రీను మాట్లాడుతూ కేంద్రంలో మోడీ సర్కార్ రాష్ట్రంలో కూటమీ అధికారంలోకి వస్తే కోనసీమ వాసుల చిరకాల కోరిక కోటిపల్లి నరసాపురం రైల్వే బ్రిడ్జి కోనసీమ ప్రాంతం పర్యాటక ప్రాంతం గాను అభివృద్ధి చెందేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు యువ నాయకులు అక్కల రేశ్వంతరాయ్ చింతపల్లి అర్జున్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల అరాచక పాలనకు చరమగీతం పాడవలసిన సమయం ఆసన్నమైందని నియోజవర్గంలోని కాపులతో పాటుగా అన్ని కులాలు వర్గాలు కూటమి అభ్యర్థిని బలపరిచి విజయం చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి వీరభద్రరావు దామిశెట్టి గంగా పురుషోత్తం నారపరెడ్డి బలరాం బాబురావు అక్కిరెడ్డి శ్రీను బ్రహ్మాజీరావు పలువురు కాపు నాయకులు పాల్గొన్నారు.

## మానవత్వం చూపిన పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం రామా నాయక్

**పామూరు, ఏప్రిల్ 19 (శ్రీచక్ర) :**



విధి నిర్వహణలో భాగంగా పామూ రు నుంచి కనిగిరి వెళుతున్న పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం రామా నాయక్ మాచవరం వద్ద యాక్సిడెంట్ గురైన వ్యక్తిని తన వాహనంలో ఎక్కించుకొని కనిగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి అక్కడి వైద్యులకు బాధిత వ్యక్తి పరిస్థితి వివరించి వైద్యశాలలో చేర్పించడం జరిగింది. ఈ సమాచారం తెలుసుకున్న సోషల్ మీడియా సదరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం రామానాయక్ పై అభినందనల వెల్లువ కురిపించింది. మండుటెండలో సర్కిల్ ఇన్స్పెక్టర్ చూపిన మానవత్వానికి పలువురు ఆయనను అభినందించారు.

## ఉగ్ర విజయం ఖాయం, అయిన అలసత్వం ప్రదర్శించవద్దు

- పామూరు మండలంలో వచ్చే మెజారిటీ కొత్త చరిత్రకు నాంది కావాలి ఉగ్ర గెలుపు వన్ సైడ్ కావాలి
- పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, యారవ సంజీవ ప్రసాద్ రెడ్డి, దారపనేని కొండబాబు, తడికిమల్ల సుబ్బారావు

**పామూరు, ఏప్రిల్ 19 (శ్రీచక్ర) :**




రానున్న ఎన్నికల్లో కనిగిరి నియోజకవర్గం లో ముఖ్యంగా పామూరు మండలంలో డాక్టర్ ఉగ్ర గెలుపు వన్ సైడ్ గా జరగాలని, 24వ తేదీ జరుగు నామినేషన్ కార్యక్రమం కనిగిరి చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోవాలని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, టిడిపి అధికార ప్రతినిధి యారవ సంజీవ ప్రసాద్ రెడ్డి, కోడిగుడ్లపాడు సర్పంచ్ దార పనేని కొండబాబు, ఎన్నికల కమిటీ చైర్మన్ డివి మనోహర్, తెలుగు యువత కనిగిరి నియోజకవర్గం అధ్యక్షులు తడికమళ్ళ వెంకటకృష్ణ సుబ్బారావు లు అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక తెలుగుదేశం కార్యాలయం నందు ఈనెల 24వ తేదీన జరగబోవు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నామినేషన్ కార్యక్రమం పై విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఈ కొద్ది రోజులు ఎంతో కీలకమని, ఇన్నాళు పడ్డ కష్టాన్ని మరో 25 రోజులు పాటు విశ్రాంతి తీసుకోకుండా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా గుర్తించి కృషి చేయాలని వారు సూచించారు. నామినేషన్ రోజు వందలాది వాహనాలలో సుమారు 5000 మంది కార్యకర్తలు పామూరు నుంచి కనిగిరి కి వెళ్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో యారవ శ్రీనివాసులు, పాలపర్తి వెంకటేశ్వర్లు, ఉప్పలపాటి హరిబాబు, షేక్ గౌస్ బాషా, పందిటి హరీష్, మెంటా నరసింహారావు, మన్నం రమణయ్య, పోక వినోద్, బత్తుల సత్యనారాయణ పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పగిడాల దస్తగిరి వైసీపీలో నుంచి టిడిపిలోకి చేరిక



**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 19 (శ్రీచక్ర) :**

పగడాల దస్తగిరి వైసీపీలో నుంచి శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి సమక్షంలో వైసిపి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని వరదరాజులరెడ్డి తెలుగుదేశం పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు వరదరాజులరెడ్డి ని ఘనంగా సన్మానించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రొద్దుటూరు లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేస్తామని, రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ ఎన్డీయే కూటమే అధికారంలోకి రానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వియస్ ముక్తియార్, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, మాజీ తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నుండి దాదాపు 100 కుటుంబాలు వైసీపీలోకి చేరిక



**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 19(శ్రీచక్ర) :**

పట్టణానికి చెందిన బిజెపి నేత, ఏసీ, రిఫ్రిజిరేటర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పల్లె రఘురాంరెడ్డి, జూటూరు పద్మావతి, ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ సిపి లో చేరారు. శుక్రవారం వారితోపాటు మరో 100 కుటుంబాలను కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, బంగారు రెడ్డి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొద్దుటూరు వైఎస్ఆర్సిపి లోకి ఎన్డీయే కూటమి నుండి వలసలు ఆగేలా లేవన్నారు. ప్రతిరోజు ఎక్కడో ఒకచోట వైసీపీలోకి చేరే వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోందన్నారు. ఇవాళ బిజెపి, టిడిపి కూటమి లీడర్లైన పల్లె రఘురాం రెడ్డి , జూటూరు పద్మావతి ఆధ్వర్యంలో దాదాపు 100 కుటుంబాలు అసోసియేషన్ తరపున భారీగా వైఎస్ఆర్సిపి లోకి జాయిన్ అయ్యారని వివరించారు. ఈ సందర్భంగా పల్లె రఘురాం రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరులో కరోనా కష్టకాలంలో వరదరాజు రెడ్డి ఆయన తనయుడు కొండారెడ్డి హైదరాబాదులో దాక్కున్నారని, ప్రజాసేవలో రాచమల్లు ఒక్కరే ఊరికి పెద్ద బిడ్డలా ఆదుకున్నారని అలాగే 150 కోట్లతో మంచినీటి పథకాన్ని శాశ్వతంగా తీసుకువచ్చారని, ప్రొద్దుటూరును సిటీల అభివృద్ధి చేశారని, రోడ్ల విస్తరణ అయితేనేమి, సెంట్రల్ లైటింగ్ అయితేనేమి,గ వర్నమెంట్ హాస్పిటల్ అభివృద్ధి అయితేనేమి, బస్టాండు నిర్మాణం అయితే నేమి, మార్కెట్ నిర్మాణం అయితే నేమి, పెన్నా ఫ్లై ఓవర్, వ్యక్తిగతంగా ఆయన సొంత నిధులనుండి బిజెపి నేతగా ఉన్న నేను అసోసియేషన్ కోసం స్థలం అడగ్గానే సొంత నిధులనుండి ఐదు సెంట్లు దాదాపు 25 లక్షల విలువ చేసే స్థలాన్ని మా అసోసియేషన్కు కేటాయించారని, ఆరోజు నిర్ణయించుకున్నారని రాచమల్లు గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలని ఈరోజు పార్టీలో చేరడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శేఖర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ అగ్గారపు శ్రీనివాసుల రెడ్డి, నాయకులు సానపురెడ్డి ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 37వ వార్డులో టిడిపి ఎన్నికల ప్రచారం

- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి

**ప్రొద్దుటూరు, ఏప్రిల్ 19 (శ్రీచక్ర):**



37 వ వార్డులో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు .శుక్రవారం మునిసిపాలిటీ పరిధిలోని 37వవార్డు శ్రీరామ్ నగర్ లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకపాలనను తరిమికొట్టి సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు, పబ్బతి నాగరాజు, కురుకుటి ఆంజనేయులు, చిమ్మని శ్రీరాములు, కాటం శివ, వద్ది ఓబులేసు, మార్తల రఘునాధరెడ్డి, వెంకటరామిరెడ్డి, మార్తల శ్రీను, రామకృష్ణారెడ్డి, ఆంజనేయులు, రామకృష్ణ, కుమారి, రాకేష్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, వెంకటరమణ, శ్రీను, బాలు, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి, వియస్ ముక్తియార్, మాజీ పట్టణ అధ్యక్షుడు ఇవీ సుధాకర్ రెడ్డి, దేవగుడి వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, జనసేన జిలాన్, బిజెపి శివకళ్యాణి, రెడ్డెమ్మ, రాఘవేంద్ర, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి గెలుపు కోసం గ్రామ వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా





**రాపూరు, ఏప్రిల్ 19 (శ్రీచక్ర) :**

ఉమ్మడి నెల్లూరు జిల్లా రాపూరు మండలంలోని పెనుబర్తి పంచాయతీ రాపూరు మేజర్ పంచాయతీ నెల్లేపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామ వాలంటీర్లు స్వచ్ఛందంగా రాపూరు మండల ప్రజా పరిషత్ అధికారి సి గంగయ్య కి వాలంటీర్లు స్వచ్ఛందంగా తమ రాజీనామా పత్రాలను అందజేయడం జరిగింది అనంతరం మీడియా సమావేశంలో సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పేద బడుగు బలహీన వర్గాల ప్రజల ఇంటి గుమ్మం ముందుకు అందజేసే వాలంటీర్లపై టిడిపి నాయకులు అసత్య ప్రచారాలు చేయడం వలన మా మనోభావాలు దెబ్బతిన్నాయి అందువలన మా వాలంటరీ పనికి స్వచ్ఛందంగా రాజీనామా చేసి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకొనుటకు మా 50 కుటుంబాల ప్రజలకు జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి ప్రజలలో చైతన్యం తీసుకొచ్చి మరల ఆంధ్ర రాష్ట్ర సీఎంగా జగన్మోహన్ రెడ్డిని చేసి వెంకటగిరి నియోజవర్గం వైయస్సార్సీపి పార్టీ ఎమ్మెల్యే గా నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం అని గ్రామ వాలంటీర్లు తెలిపారు.

## వేమిరెడ్డి జన్మదిన వేడుకలు



ఉదయగిరి మండలంలోని ప్రధాన పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంచల బాబు యాదవ్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ బయన్న ఆధ్వర్యంలో వేమిరెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంచల బాబు యాదవ్ రాష్ట్ర పార్టీ కార్యదర్శి మన్నేటి వెంకట్ రెడ్డి చేతుల మీదగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం చంచల బాబు యాదవ్ మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంట్ ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మన ప్రాంతానికి అనేక గ్రామాలకు త్రాగునీటికి స్వచ్ఛందంగా మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రజల దాహదర్తి తీర్చిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. భవిష్యత్తులో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ను ఎంపీగా గెలిపించుకొని మెట్ట ప్రాంతమైన ఉదయగిరి ను మరింతగా ఆయన ద్వారా అభివృద్ధి చేసుకోవాలని ఆయన సేవలో ఈ ప్రాంతానికి చాలా అవసరమని తెలిపారు .అందుకోసం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు జరగనున్న సానివత్రిక ఎన్నికలను సైనికుని లాగా పనిచేసే నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ వచ్చే విధంగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ రియాజ్ ఎల్సీ రమణారెడ్డి వెంకట్రెడ్డి ఓబుల్ రెడ్డి సంధాని మా భాష మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ రాపూరమ్మ గ్రామదేవత కొలుపు

**రాపూరు, ఏప్రిల్ 19 (శ్రీచక్ర) :**





ఉమ్మడి నెల్లూరు జిల్లా రాపూరు మండలంలోని రాపూరు పట్టణంలో వెలసియున్న శ్రీ శ్రీ శ్రీ రాపూరమ్మ గ్రామ దేవత కొలుపు జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు రాపూరమ్మ గ్రామ దేవత తల్లికి శుక్రవారం ఉదయం 7.00 గంటలకు అభిషేకము ఉదయం 9.00 గంటలకు పుట్ట మట్టి సాయంత్రం 4.00 గంటలకు అమ్మవారి ఆహ్వానము కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు రాపూరు పట్టణ ప్రజలు దర్శించుకుని అమ్మవారి కృప కటాక్షములను తీర్థ ప్రసాదాలను పొందారు.

# ఇంటింటికి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ ప్రచారం





**ఉదయగిరి, ఏప్రిల్ 19 (శ్రీచక్ర) :**

ఉదయగిరి పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో తెలుగుదేశం పార్టీ ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాకర్ల సురేష్ సోదరుడు కాకర్ల సునీల్ , మాజీ జడ్పీ చైర్మన్ టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పి చంచల బాబు యాదవ్ పాల్గొన్నారు. అనంతరం వారు ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సునీల్ ను స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలను మహాలక్ష్మి పథకం, అన్నదాత పథకం, యువ గళం పథకం, బీసీ డిక్లరేషన్ మరియు రక్షణ చట్టం, పూర్ టు రిచ్ పథకం గురించి స్థానిక ప్రజలకు వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే పలు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాల పాలనపట్ల ప్రజలు అన్ని రకాలుగా విరక్తి చెందారని ఏ ఇంటికి వెళ్లిన ప్రజలు అపూర్వ స్వాగతం పలుకుతున్నారని మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తామని చెప్పిన జగన్ అమలు చేయలేదని నిత్యవసర వస్తువులు కరెంటు చార్జీలు బస్ చార్జీలు పెంచారని ప్రజలు వాపోతున్నారని అన్నారు. ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఎదురుచూస్తున్నారని తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని ఉదయగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా కాకర్ల సురేష్ ని గెలిపించాలని ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. అంతేకాకుండా భవిష్యత్తులో మళ్లీ కరెంట్ చార్జీలు పెట్రోల్ డీజిల్ ధరలు నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుకుండా ఉండాలన్న అలాగే రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమం పథకాలు మరింతగా అందాల అన్న పేద ప్రజలకు ఐదు రూపాయలకే భోజనం పెట్టాలన్న అన్న క్యాంటీన్ లాంటి పథకాలు మళ్లీ రాష్ట్రంలో అమలు అవ్వాలంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తెలిపారు. అలాగే రాష్ట్రంలో యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అది కేవలం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ద్వారానే సాధ్యమవుతుందని అందుకోసం భవిష్యత్తులో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మనమందరం ఏకమై తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి నియోజకవర్గంలో కాకర్ల సురేష్ ను ఎమ్మెల్యేగా ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ రియాజ్ మండల కన్వీనర్ సిహెచ్ బయన్న నల్లిపోగు నరసింహులు బొజ్జ నరసింహులు నల్లిపోగు రాజా సంధాని ఓబుల్ రెడ్డి మా భాష అంబటి మస్తానయ్య జనసేన నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.



## తెదేపా నేతల విమర్శలపై మండిపడ్డ వైసిపి నేత మురళి






**ఉదయగిరి/వరికుంటపాడు, ఏప్రిల్ 19 (శ్రీచక్ర) :**

వరికుంటపాడు మండలంలో తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వీరువూరు గ్రామంలో నిర్వహించిన సందర్భంగా వైసీపీ నేతలపై పలు విమర్శలు చేయడంపై స్థానిక గ్రామానికి చెందిన వైసీపీ నేత మురళి శుక్రవారం నాడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విరువూరు గ్రామపంచాయతీలో గత తెలుగుదేశం ప్రభుత్వంలో నియోజకవర్గంలో మరియు ముఖ్యంగా వరికుంటపాడు మండలంలో భూ పంపిణీ నిర్వహించకపోయిన ప్రస్తుత తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు అధికారాన్ని అడ్డం పెట్టుకొని మా గ్రామంలో 30 ఎకరాలు బినామీ పేర్లతో గ్రామంలో లేనటువంటి వ్యక్తులపై అక్రమంగా దొంగ పట్టాలు పొందారని విమర్శించారు. ఈ యొక్క దొంగ పట్టాలపై గత ఎనిమిది నెలలుగా పోరాటం చేస్తున్నానని మా గ్రామంలో అక్రమంగా బినామీ పేర్లతో సర్వే నెంబర్ 5-1,2,3బీ 6-1,2బీ 7-1,2,3 లో సుమారు 30 ఎకరాలు పొందినటువంటి పట్టాలను రద్దు పరచాలని గతంలో మండల తాసిల్దార్ కు అలాగే జిల్లా కలెక్టర్ వారికి అర్జీ పెట్టి ఉన్నానని అన్నారు. ఆ యొక్క అర్జీ ప్రస్తుతం తాసిల్దార్ కార్యాలయం పరిధిలో విచారణలో ఉందని తెలిపారు. ప్రస్తుతం ఆ యొక్క భూములపై మండల తాసిల్దార్ రెవెన్యూ కోర్టులో విచారణ కొనసాగుతుందని అన్నారు. రెవిన్యూ కోర్టులో ఉన్నటువంటి భూములను ఫ్రీ హోల్డ్ ల్యాండ్స్ లో ప్రతిపాదించకూడదు అని నిబంధనలు ఉన్న గతంలో ఉన్న ఇంచార్జ్ రెవెన్యూ తాసిల్దార్ భారీ స్థాయిలో ముడుపులు తీసుకొని రెవెన్యూ కోర్టులో ఉన్నటువంటి భూములపై విచారణ పూర్తికాకముందే వాటిని ప్రతిపాదించడం ఫ్రీ హోల్డ్ ల్యాండ్స్ కింద వాటిని మంజూరు చేయడం పై అవకతవకలు జరిగినాయి అని విమర్శించారు. ఆ యొక్క బినామీ దొంగ పట్టాలపై గతంలో నియోజకవర్గ ఇన్చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి అలాగే జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి కూడా తీసుకొని వెళ్లడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా గ్రామంలో భూమి లేనటువంటి నిరుపేదలకు భూ పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించడంతో మండలంలోని తమ గ్రామానికి చెందిన నిరుపేదలకు పార్టీలకు అతీతంగా భూ పంపిణీలో ప్రతిపాదనలో సిద్ధం చేసి జిల్లా జాయింట్ కలెక్టర్ వారికి అందజేయడం జరిగిందని అన్నారు. గత నలభై ఏళ్లుగా గ్రామంలో ఎటువంటి భూ పంపిణీ లేకపోయినా గత తెలుగుదేశం ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని మండల కన్వీనర్ మధు భూ కుంభకోణానికి పాల్పడ్డాడని అటువంటి వ్యక్తికి ఓటు అడిగా అర్హత లేదని అన్నారు. గతంలో పలుమార్లు మా గ్రామంలో పలు కార్యక్రమాలలో పాల్గొనడం నేపథ్యంలో గ్రామస్తులు ఆయన అడ్డుకోవడం జరిగిందని గుర్తు చేశారు. అంతేకాకుండా స్థానికంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులకు భూములు పెట్టకుండా గ్రామం కాని వారికి తమ గ్రామంలో బినామీ పేర్లతో ఆన్లైన్లో ఎక్కించుకొని దొంగ పట్టాలు పొంది ఉన్నారని వాటిని రద్దుపరిచేంతవరకు తనతో పాటు గ్రామస్తులు అందరం కలిసి పోరాటం చేస్తామని తెలిపారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ కొత్త వ్యక్తి అయినందున తమ గ్రామ వాస్తవ పరిస్థితులు ఆయనకు తెలియనందున తమ గ్రామ పరిస్థితి పై జరుగుతున్న వివాదాలపై వాస్తవాలు గుర్తించేందుకు ప్రత్యేకంగా ఒక సర్వే నివేదిక తెప్పించుకోవాలని అన్నారు. తద్వారా గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని కోరారు. గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఖాళీ అయిపోయిందని అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ నాయకులను నమ్మే పరిస్థితి ప్రజల్లో లేదని అన్నారు. అలాగే గ్రామంలో పీర్ల పండగ పై పలు విమర్శలు చేశారని కానీ మారుతీ నగర్ కి చెందిన వ్యక్తికి ఒక పీరు ఉందని అందులో భాగంగానే తమ గ్రామస్తులు అందరం ఆ యొక్క వేడుకల్లో తమ భాగానికి చెందిన కార్యక్రమాన్ని పాము నిర్వహించుకుంటామని కోరుచున్నామని ఈ యొక్క విషయంపై వివాదం నడుస్తున్న నేపథ్యంలో పలుదపాలుగా పోలీసులు పంచాయతీకి ప్రయత్నించిన కొలిక్కి రాకపోవడంతో వేడుకలు నిర్వహించలేకపోతున్నామని అన్నారు. అంతేకాకుండా ఈ యొక్క వేడుకల్లో భాగం లేనటువంటి వ్యక్తులు ప్రవేశించి సమస్యను సృష్టిస్తున్నారని అందువలన సమస్య పరిష్కారానికి రావడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కోలాహాలంగా కొఠారు అబ్బయ్య నామినేషన్





**దెందులూరు, ఏప్రిల్ 19 (శ్రీచక్ర) :**

దెందులూరు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థిగా కొఠారు అబ్బయ్య చౌదరి రెండవసారి నామినేషన్ వేశారు. స్వగ్రామంలో తల్లిదండ్రులు కొఠారు రామచంద్రరావు దంపతుల ఆశిస్సులు తీసుకున్నారు. తరువాత శ్రీరాట్నాలమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితుల ఆశీర్వచనాలు నడుమ ముహూర్తం ప్రకారం ర్యాలీలోనే నామినేషన్ పత్రాలపై సంతకం చేసారు. అనంతరం రాట్నాలకుంట నుండి సూర్యారావుపేట, పెదవేగి మీదుగా గోపన్నపాలెం, సోమవరప్పాడు, మల్కాపురం, కొవ్వలి మీదుగా దెందులూరు రిటర్నింగ్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి బి లావణ్య వేణి కి కొఠారు అబ్బయ్య చౌదరి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరిగిన బారీ ర్యాలీలో దారి పొడవునా ప్రజల అఖండ స్వాగతాలు పలికారు. అంచనాలను మీంచి రికార్డు స్థాయిలో ర్యాలీలో ప్రజలు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ఆయిల్ ఫెడ్ ఛైర్మన్ కొఠారు రామచంద్రరావు, జట్పీఛైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, ఎంపి కోటగిరి శ్రీధర్, ఏలూరు పార్లమెంటు వైసిపి అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, బొడ్డు సతీష్ చౌదరి, డీవీఆర్కే చౌదరి, కామిరెడ్డి నాని, పోకల రాంబాబు నాలుగు మండలాల కార్యకర్తలు తదీతరులు పాల్గొన్నారు.



# కోలహాలంగా బొలిశెట్టి నామినేషన్






**తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 19 (శ్రీచక్ర) :**

తాడేపల్లిగూడెం నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ నామినేషన్ శుక్రవారం కోలాహలంగా సాగింది. నియోజవర్గం నలుమూలల నుంచి భారీగా యువత, మహిళలు తరలివచ్చారు. ముందుగా బొలిశెట్టి నివాసం నుంచి బయలుదేరి కే పెంటపాడు వేణుగోపాలస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ ర్యాలీగా కే పెంటపాడు నుంచి తాడేపల్లిగూడెం చేరుకున్నారు. కేరళ నృత్యాలు, తీన్మార్ డప్పులతో ర్యాలీ ఆద్యంతం కన్నులపండుగగా సాగింది. ఈ ర్యాలీలో బొలిశెట్టి శ్రీనివాస్ తో పాటు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ముల్లపూడి బాపిరాజు, నాయకులు తోట గోపి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, రెండు జిల్లాల కూటమి అబ్జర్వర్ రవి తోపాటు నియోజవర్గ స్థాయి నాయకులు తరలివచ్చారు. అనంతరం రిటర్నింగ్ అధికారికి బొలిశెట్టి తన నామినేషన్ పత్రాలను కూటమి నాయకులతో కలిసి బొలిశెట్టి అందించారు.

నా ప్రత్యేక ధన్యవాదాలు..

నామినేషన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నియోజవర్గం నుంచి భారీగా తరలివచ్చిన జనసేన టిడిపి బిజెపి నాయకులు, కార్యకర్తలకు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస కృతజ్ఞతలు తెలిపారు. ఒక్క పిలుపుతో తన నుంచి ఏమి ఆశించకుండా మండుటెండలో కూడా అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మీ అందరికీ తాను సేవకుడిలా ఉంటానని అన్నారు. మీ ఆధార అభిమానాలు ఇదేవిధంగా కొనసాగించేలా తాను మసులుకుంటానని అందరికీ అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.

## శ్రీ సీత సమేత కోదండ రామస్వామి వారి కళ్యాణం




**కోట, ఏప్రిల్ 19 (శ్రీచక్ర) :**

కోట మండలం చిట్టేడు గ్రామం నందు వెలసి ఉన్న శ్రీ సీతా సమేత కోదండ రామస్వామి వారి దేవస్థానం నందు రాముల వారి కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం శ్రీరామ నవమి వేడుకలు సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థాన వేద పండితుల చేతులమీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో చుట్టుప్రక్కల నుండి భక్తులు భారి సంఖ్యలో పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం అభ్యర్థితో పాటు నలుగురికి మాత్రమే అనుమతి


- **ర్యాలీలకు అనుమతులు తప్పనిసరి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కిరణ్ కుమార్**

**గూడూరు రూరల్, ఏప్రిల్ 19 (శ్రీచక్ర) :**



జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణకు పటిష్ట పోలీస్ బందోబస్తుతో సర్వం సిద్ధం చేశామని గూడూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం కిరణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయం చాంబర్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రిటర్నింగ్ అధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే సాధారణ ఎన్నికలకు సంబంధించి ఫామ్ వన్ నోటిఫికేషన్ ను విడుదల చేశామని నేటి నుండి 25వ తేదీ వరకు గూడూరు ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఫామ్ వన్ నోటిఫికేషన్ ను విడుదల చేశామని నేటి నుండి 25వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు నామినేషన్ కేంద్రానికి పోటీ చేసే అభ్యర్థితో పాటు నలుగురిని మాత్రమే అనుమతిస్తామని అభ్యర్థి రెండు ప్రాంతాలకు మించి నామినేషన్లు వేయకూడదని పేర్కొన్నారు. అదేవిధంగా నామినేషన్ వేసే అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలకు అనుమతులు తప్పనిసరి అని రిటర్నింగ్ అధికారి తెలిపారు. నామినేషన్ కేంద్రం వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు నూతన ఓటర్ లిస్ట్ ఈనెల 25వ తేదీ నుండి అందుబాటులో ఉంటుందని తెలిపారు. రాజకీయ పార్టీలు,అధికారులు ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించాలని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు.

## దెందులూరు రిటర్నింగ్ కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల వ్యయ అధికారి గౌరవ్ మధుకర్



**దెందులూరు, ఏప్రిల్ 19 (శ్రీచక్ర) :**

జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు మేస్త్రం గౌరవ్ మధుకర్ దెందులూరు తహసీల్దార్ కార్యాలయంలో దెందులూరు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో శుక్రవారం ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల ఖర్చులు నమోదు రికార్డులను పరిశీలించారు. నియోజకవర్గంలో సర్వేలెన్స్ బృందాలు, ఎక్సపెండిచర్ ఆబ్సెర్వర్లు ఎన్నికల అభ్యర్థుల వ్యయ నమోదు ప్రక్రియ విధానాన్ని రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి ని గౌరవ్ మధుకర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మరియు ఎన్నికల సహాయక అధికారి జితేంద్ర తదీతరులు ఉన్నారు.

## అట్టహాసంగా మంత్రి వనిత నామినేషన్

- **భారీ ర్యాలీలో పాల్గొన్న పార్టీ శ్రేణులు, మహిళలు**
- **అడుగడుగునా వనితకు బ్రహ్మరథం పట్టిన ప్రజలు**





**ద్వారకాతిరుమల, ఏప్రిల్ 19 (శ్రీచక్ర) :**

రాష్ట్ర హెూం శాఖ మంత్రి తానేటి వనిత గోపాలపురం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా శుక్రవారం నామినేషన్ను దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల జి.కొత్తపల్లి పెట్రోల్ బంకులోంచి బయల్దేరి వెళ్లిన వైఎస్సార్ సీపీ శ్రేణులు.మండలానికి చెందిన పార్టీ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా వారంతా ఉదయాన్నే కార్లు, బైక్లపై యర్నగూడెంలోని పార్టీ క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి డిజే. కేరళా డప్పు వాయిద్యాలు, డిజే సందళ్లు, పార్టీ శ్రేణులు, అభిమానులు, అశేష జనసందోహం నడుమ బైక్లు, కార్లు, ఆటోలతో భారీ ర్యాలీగా బయల్దేరి కృష్ణంపాలెం, రామన్నపాలెం. ధుమంతునిగూడెం మీదుగా దేవరపల్లి బస్టాండ్ సెంటర్కు చేరుకున్నారు. అక్కడ పెద్ద ఎత్తున మహిళలు మంత్రి పనితకు గుమ్మడి కాయలతో దిష్టితీసి, హారతులిచ్చారు. ఈ సందర్భంగా ఆమె అదే గ్రామంలో కొలువైన ఆంజనేయస్వామి వారికి కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. అనంతరం తిరిగి దేవరపల్లి డైమండ్ జంక్షన్ వద్దకు చేరుకున్న మంత్రి వనిత ఉదయం 10.45 గంటలకు అక్కడే నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. తిరిగి ప్రారంభమైన ర్యాలీ గొల్లగూడెం మీదుగా గోపాలపురంకు చేరుకుంది. అడుగడుగునా ప్రజలు ఆమెకు బ్రహ్మరథం పట్టారు. ఇదిలా ఉంటే గోపాలపురంలో పార్టీ శ్రేణులు క్రేన్. సహాయంతో వనితకు భారీ గజ మాలను వేశారు. ఆ తరువాత తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్న ఆమె తన భర్త తానేటి శ్రీనివాస్, సోదరుడు జొన్నకూటి విజయ్ మోహన్ కుమార్, గోపాలపురం నియోజకవర్గ పరిశీలకులు గన్నమని వెంకటేశ్వరరావు(జీవీ), రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, రాష్ట్ర అతిరాసా కార్పొరేషన్ ఛైర్మన్ ఇళ్ల భాస్కరరావు లతో కలసి నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి కె.లక్ష్మి శివజ్యోతికి అందించారు. అనంతరం మంత్రి వనిత మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల ఆనందోత్సాహాలు చూస్తుంటే రాష్ట్రంలో జగనన్న 175 కి 175 స్థానాలు గెలుపొందడం ఖాయమన్నట్టు కనిపిస్తోందన్నారు. ఇదే ఉత్సాహంతో పార్టీ శ్రేణులు ఎన్నికల్లో పనిచేయాలని, గెలుపు ధీమాను పక్కనబెట్టి, భారీ మెజారిటీ కోసం ప్రయత్నించాలని ఆమె సూచించారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా అభిమానంతో తన నామినేషన్ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అయితే అట్టహాసంగా జరిగిన ఈ నామినేషన్ కార్యక్రమాన్ని చూస్తే వనితమ్మ విజయం ముందే కరారైనట్టు స్పష్టంగా కనిపిస్తోందని పలువురు నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, చెలికాని సంజయ్, పోల్కంపల్లి అనీల్, బొండాడ వెంకన్నబాబు, ఘంటా శ్రీను, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, పొనమాల ఉమామహేశ్వరరావు. బిరుదుగడ్డ బజారియ్య తదితరులున్నారు.

# వైఎస్ఆర్సిపి పార్టీలో చేరిన కల్లూరు రవి





**గూడూరు, ఏప్రిల్ 19(శ్రీచక్ర) :**

తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కల్లూరు రవి ఆ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు నియోజకవర్గ కన్వీనర్ చేవూరు విజయ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి పార్టీలో గూడూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మేరిగ మురళి సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది. గతంలో చెన్నూరు మేజర్ పంచాయతీ నందు వార్డు మెంబర్ గాను కాంగ్రెస్ పార్టీలో జిల్లా ఉపాధ్యక్షులు గాను ఉండి పనబాక కృష్ణయ్య పనబాక లక్ష్మి దంపతులకి ముఖ్య అనుచరుడిగా కొనసాగుతున్న క్రమంలో పనబాక దంపతులు రాజకీయంగా స్తబ్దతగా ఉండటంతో వైఎస్ఆర్సిపి నాయకులు చేవూరు విజయ మోహన్ రెడ్డి పిలుపుతో వైఎస్ఆర్సిపిలో చేరడం జరిగింది. కల్లూరు రవి తో పాటుగా చెన్నూరు కి చెందిన ఒకటి రెండు మూడవ హరిజనవాడలు, బీసీ కాలనీ లకు సంబంధించి 200 మంది అనుచరులతో వైఎస్ఆర్సిపి పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా కల్లూరు రవి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి బలోపేతానికి నేరుగా మురళీధర్ గెలుపునకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని ఆయన తెలిపారు.

## ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలి

- ఇంటింటి ప్రచారంలో బిజెపి నాయకులు



**గూడూరు, ఏప్రిల్ 19 (శ్రీచక్ర):**

దేశం అభివృద్ధి చెందాలంటే ఎన్ డి ఏ కూటమి అధికారంలోకి రావాలని, కూటమి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న తిరుపతి పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావును, గూడూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ లను గెలిపించాలని బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారంలో ఓటర్లను కోరారు. శుక్రవారం గూడు అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ ఆధ్వర్యంలో, బిజెపి నాయకులు పట్టణంలోని సాధుపేట శక్తి కేంద్రము లో ఉన్న జనార్దన్ రెడ్డి కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన భారతదేశం . ఆర్థిక అభివృద్ధిలో ప్రపంచ దేశాల్లో ఒకటిగా నిలిచిందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ పాలనను ప్రపంచ దేశాలు అనుసరిస్తున్నాయన్నారు. తిరుపతి పార్లమెంటు ఎన్డీఏ అభ్యర్థి వెలగపూడి వరప్రసాద రావు గుర్తు కమలం,అదేవిధంగా గూడూరు నియోజకవర్గం ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ గుర్తు సైకిల్ మీద మీ పవిత్రమైన ఓటు వేసి గెలిపించవలసినదిగా ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో యువ బిజెపి నాయకుడు కె. దయాకర్, తిరుపతి పార్లమెంటు కార్యదర్శి బిందు మహేశ్వర్ రెడ్డి, టౌన్ ఉపాధ్యక్షులు ఐ సురేష్ బాబు, బల్లి ప్రభాకర్ రావు, టౌన్ కార్యదర్శి చిట్టి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ కొరకు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోండి

- గూడూరు తహసీల్దార్ కరుణకుమార్



**గూడూరు, ఏప్రిల్ 19(శ్రీచక్ర) :**

ఎలక్షన్ విధులలో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని వారికి అవసరమైన పోస్టల్ బ్యాలెట్లు పొందేందుకు తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని గూడూరు తహసిల్దార్ కరుణ కుమార్ తెలిపారు. పట్టణంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కరుణకుమార్ మాట్లాడుతూ ఎన్నికల సజావుగా నిర్వహించేందుకు గూడూరు మండల పరిధిలో అనుచరులు తీసుకుంటున్నామని ఈ క్రమంలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేవారు సంబంధిత తహసిల్దార్ కార్యాలయంలో ఈనెల 22వ తేదీలోగా ఫారం 12 ద్వారా దరఖాస్తు చేసుకొని పోస్టల్ బ్యాలెట్లు పొందాలని తెలిపారు. అందుకు అవసరమైన హెల్ప్ డెస్క్ ను కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా పోలింగ్ బూత్ ల వద్దకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోలేని వారికి హొూమ్ ఓటింగ్ సౌకర్యాన్ని ఎన్నికల కమిషన్ కల్పించిందని తెలిపారు. హొూమ్ ఓటింగ్ సౌకర్యాన్ని వినియోగించదలచినవారు మండల తహసిల్దార్ కార్యాలయం లేదా పోలింగ్ బూత్ అధికారిని సంప్రదించాలని సూచించారు.

## తహసీల్దార్ కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు

**రిటర్నింగ్ ఆఫీసర్ తహసీల్దార్ నాగరాజరావు**



**కోట, ఏప్రిల్ 19 (శ్రీచక్ర) :**

ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు గూడూరు నియోజకవర్గంలోని అన్ని తాహాసిల్దార్ కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తహసీల్దార్ నాగరాజరావు,ఎంపిడిఓ శంకరయ్య లు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం కోట తాహాసిల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హెల్ప్ డెస్క్ ద్వారానే సంబంధిత పోస్టల్ బ్యాలెట్ పొందెందుకు ఈనెల 22న చివరి తేది అని తెలిపారు.అదేవిధంగా ఎక్కడ ఓటు ఉంటే అక్కడే పోస్టల్ బ్యాలెట్,కు దరఖాస్తు చేసుకోవాలని నోడల్ అధికారి తెలిపారు.గుర్తింపు కార్డు తప్పనిసరి,ఇతర జిల్లాలో ఓటు ఉన్నవారు పోస్టల్ బ్యాలెట్కు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.హొూమ్ బ్యాలెట్ కు విస్తృత ఏర్పాటు చేసి ఉన్నాయి. అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో ఎంపీడీవో శంకరయ్య,డిప్యూటీ తాహాసిల్దార్ మల్లిఖార్జున్ రావు లు ఉన్నారు.

## కూటమి ఎంపీ అభ్యర్థి వెలగపల్లిని ఆశీర్వదించండి



**కోట, ఏప్రిల్ 19 (శ్రీచక్ర) :**

కూటమి బీజేపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ ను ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని మాజీ ఎం డి సి సి వైజ్ చైర్మన్ నల్లపరెడ్డి.జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శు క్రవారం కోట మండలంలోని కోట పట్టణ పరిధిలో తిరుపతి పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావు రానున్న ఎన్నికల్లో బిజెపికి ఓటు వేసి తమను గెలిపించాలని ప్రజలను కోరారు.అదేవిధంగా పలు దుకాణాదారులకు బీజేపీ కరపత్రాలను అందజేశారు.అనంతరం బిజెపి నాయకులు డాక్టర్ రమేష్ నివాసానికి వెళ్లి కాసేపు చర్చిలు జరిపారు. అనంతరం నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి నివాసంలో భారీ సంఖ్యలో టిడిపి నాయకులను కలిసి రానున్న ఎన్నికల నియమావళిని గూర్చి కాసేపు చర్చించుకున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి,పనబాక కోటేశ్వరరావు,డాక్టర్ రమేష్ బాబు,అంబరీష్,టీడీపీ నాయకులు మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి,వాకా విజయభాస్కర్ రెడ్డి,కొనిశెట్టి రమేష్,మాజీ జెడ్పిటిసి వంకా.రమణయ్య,తదితర బీజేపీ,టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**కోట ఎంపిడిఓ శంకరయ్య పిలుపు**






**కోట, ఏప్రిల్ 19 (శ్రీచక్ర) :**

రానున్న ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోట ఎంపిడిఓ శంకరయ్య అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని వంజివాక పంచాయతిలో ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు వేసి తమకు నచ్చిన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ ఎంపిడిఓ శంకరయ్య, పంచాయతీ సెక్రటరీ రియాజుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.అదేవిధంగా సచివాలయం సిబ్బంది కూడా అక్కడ ఉండే ప్రజలుకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం, జాతి,కులం,వర్గం,భాష, ఎటువంటి ఒత్తిడలకు ప్రభావితం కాకుండా ఎన్నికల్లో ఓటు వేయాలని తెలిపారు.ఈ మేరకు విద్యార్థులకు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు రూరల్ మండలం కాంద్ర గ్రామంలో టిడిపిని వీడి వైసీపీలోకి భారీ చేరికలు





**గూడూరు రూరల్, ఏప్రిల్ 19 (శ్రీచక్ర) :**

వైసిపి నాయకులు జగనన్న సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు వూటుకూరు మహేంద్ర రెడ్డి సమక్షంలో కాంద్ర గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ముప్పాళ్ళ పెంచలరాజు, మరియు నన్నూరు రాజశేఖర్ ఆధ్వర్యంలో టిడిపిని వీడి వైసీపీలో చేరిన 40 కుటుంబాలు గూడూరు రూరల్ మండలంలోని కాంద్ర గ్రామంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు ముప్పాళ్ళ పెంచలరాజు మరియు నన్నూరు రాజశేఖర్ ఆధ్వర్యంలో వూటుకూరు మహేంద్ర రెడ్డి సమక్షంలో 40 టీడీపీ కుటుంబాలు వైఎస్ఆర్ సీపీ పార్టీ లో చేరటం జరిగింది. వారిని జగనన్న సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు వూటుకూరు మహేంద్ర రెడ్డి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. గ్రామంలో 40 కుటుంబాలు టిడిపి వీడి వైసీపీలో చేరడంతో వైసిపి మరింత బలోపేతం అయిందని జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి మరింత మంది కూడా టిడిపిని వీడి వైసీపీలో చేరే అవకాశం ఉందని గూడూరు నియోజకవర్గంలో వైసిపి క్యాడర్ చాలా బలంగా ఉందని రాబోయే ఎన్నికల్లో గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా మేరిగ మురళిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని వైసిపి నాయకులు ఊటుకూరు మహేందర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకట రెడ్డి,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి ని కలిసిన బీజేపీ ఎంపీ అభ్యర్థి వెలగపల్లి




**కోట, ఏప్రిల్ 19 (శ్రీచక్ర) :**

కోట మండలంలోని మాజీ ఎన్ డిసీసీ వైజ్ చైర్మన్ నల్లపరెడ్డి. జగన్మోహన్ రెడ్డి నివాసానికి తిరుపతి బీజేపీ ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ రావు చేరుకుని నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం రానున్న ఎన్నికలకు స్థానిక రాజకీయ పరిస్థితులు గూర్చి క్షుణ్ణంగా చర్చించారు.అనంతరం వెలగపల్లి వరప్రసాద్ రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అవినీతి పరిపాలనను అంతం చేస్తామని తెలియజేశారు. తిరుపతి ఎంపీగా గెలిస్తే అభివృద్ధిని చేసి చూపిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పనబాక. కోటేశ్వరరావు,పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి,డాక్టర్ రమేష్ బాబు,అంబరీష్, టీడీపీ నాయకులు మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,తదితర టీడీపీ నాయకులు ఉన్నారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**